ఉపాసన పెద్ద మనసు... రేణు దేశాయ్ కి సాయం
8 లో..

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..



థ్యాంక్స్ ఎలాన్ మస్క్... ఇక గెలుపు మనదే..!!

సంపుటి : 22 సంచిక : 321 | సోమవారం అక్టోబర్ 28 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల -5

## రెచ్చగొట్టిన 39 మంది పోలీసులపై..
# సస్పెన్షన్ వేటు




కబురు, హైదరాబాద్ అక్టోబర్ 27

గతకొద్దిరోజులుగా తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు ఏక్ స్టేట్ ఏక్ పోలీస్ విదానం కోసం ఆందోళనలు చేస్తున్నారు. బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్లపై దర్నాకు దిగాయి. స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్స్, వారి కుటుంబాలను రెచ్చగొట్టిన పలువురు పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు వారిపై తెలంగాణ ప్రభుత్వం సస్పెన్షన్ విధించింది.ఏడు బెటాలియన్ల పరిధిలో మొత్తం 39 మందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 3వ బెటాలియన్ ఇబ్రహీంపట్నం, 4వ బెటాలియన్ మమ్నూర్, 5వ బెటాలియన్ చల్వాయి, 6వ బద్రాద్రి కొత్తగూడెం , 12వ బెటాలియన్ అన్నెపర్తి, 13వ బెటాలియన్ మంచిర్యాల, 17వ బెటాలియన్ సిరిసిల్ల లో పలువురు కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేశారు.





## ఇక నుండి అధికారికంగా
# సదర్ వేడుకలు

**-సీఎం రేవంత్ కీలక ప్రకటన**

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పాం.. మాటిచ్చినట్లుగానే ఇక నుండి సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం (అక్టోబర్ 27) హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. జ్యోతి ప్రజ్వలన చేసి సదర్ సమ్మేళన వేడుకలను ప్రారంభించారు.

కబురు, హైదరాబాద్ అక్టోబర్ 27

ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. పశువులను పూజించడం యాదవుల ప్రత్యేకత అని కొనియాడారు. రాష్ట్రంలోని యాదవులకు ప్రభుత్వం అండగా ఉంటుందని.. యాదవ సోదరులు అవకాశాలు అందిపుచ్చుకోండని పిలుపునిచ్చారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్?ను ఉద్దేశిస్తూ.. యాదవ సోదరులకు రాజ్య సభలో ప్రాతినిధ్యం కల్పించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని.. దీనిని ద ృష్టిలో పెట్టుకుని మూసీ పునర్జీవన కార్యక్రమంలో యాదవులు సహకరించాలని కోరారు.మూసీ పునర్జీవన ప్రాజెక్ట్ ను ఎవరూ ఆపలేరని రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ముషీరాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ గెలిస్తే.. ఆయన మంత్రి అయ్యేవారని అన్నారు. అంజన్ కుమార్ యాదవ్ ఓడిపోయినప్పటికీ.. ఆయన కుటుంబానికి తగిన ప్రాధ్యానం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో చెప్పండి ముందు


2 లో

కబురు, హైదరాబాద్ అక్టోబర్ 27

ప్రజల ఆశలు, ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంకుబండ్‌లో రూ.26 లక్షల వ్యయంతో దోబిఘాట్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేంద్ర మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పది నెలల పాలన చూశాక అన్ని వర్గాల ప్రజలు మోసపోయామని భావిస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని మండిపడ్డారు. పెన్షన్లను రూ.4 వేలకు పెంచుతామని చెప్పి ఇంతవరకు పెంచలేదు. యువతకు నిరుద్యోగ భృతి గురించి ఇంకా సీఎం ఆలోచించడం లేదు. రైతుబంధు ఇవ్వడం లేదు. రైతుబంధు ఉందో, లేదో తెలియదని ఎద్దేవా చేశారు.

## జన్వాడలో సోదాలు చేసి..
# రాయదుర్గంలో రచ్చ చేయడం సరికాదు: భారాస



కబురు, హైదరాబాద్ అక్టోబర్ 27

జన్వాడ ఫామ్‌హౌస్‌లో సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించి 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో పోలీసులు సోదాలు నిర్వహించారు. దీనిపై భారాస నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌కు ఓరియన్ విల్లాస్‌కు సంబంధమేంటని ప్రశ్నించారు. పార్టీ జరిగిన ప్రదేశం వదిలేసి గేటెడ్ కమ్యూనిటీలో ఎలా తనిఖీలు నిర్వహిస్తారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి తదితరులు మాట్లాడారు.

మిగతాద్ది 2 లో

# మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటోంది? : కేటీఆర్



కబురు, హైదరాబాద్ అక్టోబర్ 27

భారాస నిర్మించిన ఎస్టీపీల (మురుగు నీటి శుద్ధి కేంద్రాలు) వల్ల మురుగు నీరు శుద్ధి జరుగుతోందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. నాచారంలోని ఎస్టీపీని ఆయన పరిశీలించి మాట్లాడారు. భారాస హయాంలో హైదరాబాద్‌లో మురుగు నీటి శుద్ధికి సుమారు రూ.4 వేల కోట్లు కేటాయించామన్నారు. అప్పుడు నిర్మించిన ఎస్టీపీలనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారని చెప్పారు. కేసీఆర్ ఎప్పుడో మూసీ పునరుజ్జీవం పనులు మొదలుపెట్టారని చెప్పారు. ఇప్పుడు మీరు వచ్చి కొత్తగా చేయాల్సింది ఏమీ లేదన్నారు."రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవన్నారు. ఏ పథకం అమలు చేయాలన్నా పైసలు లేవని మంత్రులు అంటున్నారు.

## రుడా ఏర్పాటుకు జీవో విడుదల..
# 198 గ్రామాలు విలీనం ప్రతిపాదన



కబురు, హైదరాబాద్ అక్టోబర్ 27

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ను రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ గా మారనుంది. ఇందుకోసం జీవో 165 జారీ చేశారు మున్సి పల్ కార్యదర్శి దాన కిషోర్.రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ లోకి రామగుండం నగరపాలక సంస్థలతోపాటు, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలను తీసు కొచ్చారు. రుడా పరిదిలో 198 గ్రామాలను తీసుకువచ్చారు.రుడా ఏర్పాటు ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు వచ్చే అవకాశముంది. పట్టణీకరణ పెరుగుతుంది. రుడాతో గ్రామాల అభివృద్ధి జరుగనుంది. అభివృద్ధి చేసుకోవ డానికి నిధుల కొరత ఉండదు. రుడా పరిధిలో ఉన్న పట్టణాలు, గ్రామాలకు దీని నిధులు కేటాయించుకోవచ్చు.

# జనగామలో భారీ అగ్నిప్రమాదం




కబురు,జనగామ టౌన్ అక్టోబర్ 27

జనగామ జిల్లా కేంద్రంలోని రెండు షాపింగ్‌మాల్స్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పట్టణంలోని సిద్దిపేట రోడ్డు వైపు ఉన్న విజయ, శ్రీలక్ష్మీ వస్త్ర దుకాణాల్లో ఆదివారం తెల్లవారుజామున విద్యుదాఘాతం కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు గమనించి పోలీసు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే పట్టణ సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, ఆలేరు ప్రాంతాల నుంచి ఫైరింజిన్‌లు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ ప్రమాదంలో రెండు వస్త్ర దుకాణాల్లో రూ.10 కోట్లకు పైగా ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. తొలుత విజయ షాపింగ్‌మాల్‌లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అనంతరం పక్కనే ఉన్న శ్రీలక్ష్మీ వస్త్ర దుకాణానికి అగ్నికీలలు వ్యాపించాయి

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

## గురి తప్పిన బాణం వెనుక..!

గురి తప్పిన బాణాల గురించి కాదు, గురి పెడుతున్న వేటగాడి గురించి మాట్లాడుకోవాలి. ఆ వేటగాడు అల్లుతున్న ఉచ్చుల గురించి ఆలోచించాలి. ఓట్ల కోసం నూకలు చల్లి ఆపై వల వేసి బంధించే అతడి మాయోపాయాలపై మేధోమథనం జరగాలి. హిరణ్యాక్షుడు పొందిన వరాల చందంగా వార్తా ప్రసార మాధ్యమాస్త్రాలను తన అమ్ములపొదిలో దాచిపెట్టుకున్న అతని వ్యూహ రహస్యాల గురించి మాట్లాడుకోవాలి. ఒక్కో బాణాన్ని మంత్రించి వదిలి పాఠకుల మస్తిష్కాలను స్వాధీనపరచుకోవా లని చూసే అతని తంత్రాంగం గురించి జనాన్ని అప్రమత్తం చేయాలి.రామాయణంలో కనిపించే కిష్కింధ రాజైన వాలికి ఒక విచిత్ర లక్షణం ఉన్నది. తన ఎదుటికి ఎంతటి బలవంతుడు వచ్చినా, అతని బలాన్ని తనలోకి లాగేసుకొనే శక్తి అతని సొంతం. వాలి మాదిరి బలశాలి కాదు మన అనుభవశాలి. కానీ అటువంటి లక్షణం ఒకటి ఈయనకూ ఉన్నది. తన రాజకీయ ప్రత్యర్థి ఏ విషయాల్లో బలవంతుడో గ్రహించి ఆ విషయాల్లోనే అతడు బలహీనుడని గోబెల్స్ ప్రచారం నిర్వహించడంలో మన కురువృద్ధుడు నిష్ణాతుడు. సత్య వాక్పాలన రాముడి బలం అను కుంటే, ఆ రాముడు అబద్ధాలాడతాడని ప్రచారం చేయడం, జనాన్ని నమ్మించడమే ఈయనకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి బలం ఆయన వ్యక్తిత్వం. మాట తప్పకపోవడం, మడమ తిప్పక పోవడం ఆ వ్యక్తిత్వ లక్షణాలు. రాజకీయ అడుగులు వేయడం మొదలు పెట్టిన తొలి రోజుల్లోనే ఇది నిరూపితమైంది. పది హేనేళ్ల కింద ఆయన తండ్రిచనిపోయినప్పుడు ఆ షాక్ తట్టుకోలేక గుండె పగిలి చనిపోయినవారూ, ఆత్మహత్యలు చేసుకున్నవారూ వందల సంఖ్యలో ఉన్నారు. ఈ పరిణామం వల్ల ఉద్వేగానికి గురైన జగన్ ఆ అమరులందరినీ తన ఆత్మబంధువులుగా ప్రకటించారు. వారందరి ఇళ్లకు వెళ్లి దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తానన్న సంకల్పాన్ని ప్రకటించారు.ఈ సంకల్పానికి కాంగ్రెస్ అధిష్ఠానం అడ్డుతగిలిన సంగతి తెలుగు పాఠకులకు తెలిసిన విషయమే. తమ మాట వింటే భవిష్యత్తులో ముఖ్యమంత్రిని చేస్తామని, వినకపోతే కేసులు పెట్టి జైల్లో వేస్తామని రాయబారాలు నడిపినట్టు అనంతర కాలంలో కాంగ్రెస్ నేతలే బహిరంగంగా వెల్లడించారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వంలో సోనియా గాంధీ మకుటం లేని మహారాణి. 'ఫోర్బ్స్' మేగజైన్ 2010లో ప్రకటించిన ప్రపంచంలోని శక్తిమంతుల జాబితా టాప్ టెన్‌లో ఆమె పేరు ఉన్నది. 2008లో 'టైమ్' మేగజైన్ ప్రకటించిన ప్రపంచంలోని అత్యంత ప్రభావశీల వ్యక్తుల జాబితాలో కూడా ఆమె పేరున్నది. అటువంటి రోజుల్లో ఆమె మాటను ధిక్కరించే సాహసం ఎవరు చేస్తారు? కానీ జగన్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం!ఈ బలమైన వ్యక్తిత్వాన్ని ఉమ్మడి రాష్ట్ర ప్రజలతో పాటు చంద్రబాబు, ఆయన పార్టీ, యెల్లో మీడియా యజమానులు కూడా గుర్తించారు. అందువల్లనే ఆయన వ్యక్తిత్వం మీద దాడిని కేంద్రీకరించారు. యెల్లో సిండికేట్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రధాన శత్రువు. జగన్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీని పెట్టుకున్నారు. అప్పుడు తన ఆగర్భశత్రువైన కాంగ్రెస్‌తో జతకట్టి జగన్ వ్యక్తిత్వ హననంలో, జైలు పాలు చేయడంలో బాబు కూటమి ప్రధాన బాధ్యత తీసుకున్నది. ఎందువలన? జగన్ బలమైన వ్యక్తిత్వమే భవిష్యత్తులో తమకు ప్రత్యర్థి కాగల దన్న అంచనాతోనే!ఆ వ్యక్తిత్వం పలుమార్లు నిరూపణైంది. 2014 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో చేరిన చంద్రబాబు అసాధ్యమైన హామీలను ఇచ్చారు. అప్పుడు రైతులకు రుణమాఫీ ఒక్కటి ప్రకటించాలని శ్రేయోభిలాషులు జగన్‌కు సలహా ఇచ్చారు. అమలు చేయలేని హామీని ఇవ్వడం కన్నా ప్రతిపక్షంలో కూర్చోవడానికే జగన్ సిద్ధ పడ్డారు. అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోని మడత పెట్టేయడం ఈ రోజుల్లో రివాజుగా మారింది. ఇటువంటి వాతా వరణంలో అధికారంలోకి వచ్చిన జగన్ ఈ ఆనవాయితీని మార్చారు. ఎన్నికల మేనిఫెస్టోకు పటం కట్టి ప్రభుత్వ కార్యాల యాల్లో పెట్టించారు. ఆ మేనిఫెస్టో అమలుపై ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రోగ్రెస్ రిపోర్టును విడుదల చేస్తూ వచ్చారు.అమలు చేసిన హామీల గురించి చెప్పడం కాదు, మళ్లీ గెలిస్తే అరచేతిలో వైకుంఠం పెడతాననే హామీలే ముఖ్యమని మళ్లీ సలహాలొచ్చాయి. జగన్ వాటికి చెవి ఒగ్గలేదు. కానీ చంద్రబాబు అటే మొగ్గారు. జనం ముందు బయోస్కోప్ పెట్టెను తెరిచి 'కాశీ పట్నం చూడరబాబు చూడరబాబు' అంటూ బొందితో కైలా సాన్ని హామీ ఇచ్చారు. దాంతోపాటు కూటమి సమీకృత కార ణాలు, 'సాంకేతిక' కారణాలు అనేకం పనిచేసి బాబు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు హామీలు అమలుచేయాలి. అది సాధ్య మయ్యే పని కాదు. ఒక పక్క జగన్ ప్రభుత్వం హామీలను అమలు చేసిన తీరు జనం మదిలో తాజా జ్ఞాపకంగానే ఉన్నది. ఈ జ్ఞాపకాన్ని మరిపించడం కూటమి పెద్దల తక్షణ కర్తవ్యం. అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వారు నెలకో రకంగా ప్రయోగిస్తున్న డెవర్షన్ రాకెట్లు ఈ తక్షణ కర్తవ్యంలో భాగమే!ఆస్తి కోసం తల్లీ, చెల్లి మీద జగన్ కోర్టుకు వెళ్లారనే ప్రచారాన్ని గత రెండు మూడు రోజులుగా బాబు క్యాంప్ విస్తృతంగా చేపట్టింది. ఔను ఆయన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ)కు వెళ్లారు. ఎందుకు వెళ్లారు? ఎవరి కారణంగా అలా వెళ్లక తప్పని అగత్యం ఏర్పడింది? ఈ అంశాల జోలికి మాత్రం యెల్లో మీడియా సహజంగానే వెళ్లదు. జగన్ వ్యక్తిత్వ హననం ఒక్కటే దాని ఎజెండా. ఆ ఎజెండా పరిమితు లకు లోబడే దాని ప్రాపగాండా కార్యక్రమం ఆధారపడి ఉంటుంది. జగన్, షర్మిలల చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి ఈ వివాదానికి సంబంధించిన అంశాలపై మీడియాతో మాట్లా డారు. ఆగస్ట్, సెప్టెంబర్ మాసాల్లో అన్నాచెల్లెళ్ల మధ్యన ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. జగన్ తన సొంత ఆస్తిలోంచి కొంత భాగాన్ని చెల్లెలికి ఇచ్చేలా ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదు ర్చుకున్నారు. ఇవన్నీ బయటకు వచ్చాయి. జగన్ ఎన్సీఎల్టీకి వెళ్లిన డాక్యుమెంట్ టీడీపీ అధికార ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రత్య క్షమైంది. షర్మిల రాసిన బహిరంగ లేఖ విడుదలైంది. ఆమె మీడియాతో కూడా మాట్లాడారు.ఈ మొత్తం డాక్యుమెంట్లు, లేఖలు మీడియా సమావేశాల్లో లేవనెత్తిన అంశాలు విస్తృతంగా రెండు రాష్ట్రాల్లోనూ జనంలోకి వెళ్లాయి. ఈ అంశాలపై పెద్ద ఎత్తున చర్చోపచర్చలు కూడా జరుగుతున్నాయి. ఈ పంచాయతీని పబ్లిక్‌లోకి తీసుకొచ్చిన సూత్రధారులు, పాత్రధారుల ఉద్దేశం వేరు. జగన్ వ్యక్తిగత ప్రతిష్ఠపై బురద జల్లడం, ఆయన న్యాయ పోరాటాన్ని బలహీన పరచడం, వీలైతే ఆయన బెయిల్‌ను రద్దు చేయించి మళ్లీ జైలుకు పంపించడం! ఈ పరిణామాన్ని నిశితంగా గమనించిన వారికి కుట్రదారుల ఉద్దేశం సులభంగానే అర్థమవుతుంది. జగన్ మోహన్‌రెడ్డి క్రియాశీలకంగా రాజకీయాల్లో లేకపోతే లాభం పొందేదెవరు? ఆ లాభంలో ఎంతోకొంత తమ పార్టీకి కూడా దక్కకపోతుందా అని ఒంటె పెదవులకు నక్క ఆశలు పెట్టు కున్నట్టు పొంచి ఉన్నది ఎవరు?డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టకముందే, ఆ మాటకొస్తే ఆయన ప్రతిపక్ష నాయకుడి పాత్రను కూడా చేపట్టడానికి ముందే జగన్ మోహన్‌రెడ్డి విజయ వంతమైన వ్యాపారవేత్త. ఆయన సండూర్ పవర్‌ను 1998లోనే ప్రారంభించారు. విజయవంతమైన వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ వెళ్లడం సహజం. వారి ట్రాక్ రికార్డును బట్టి పెట్టుబడులు రావడం కూడా సహజమే. ఇక్కడ ఇంకో విషయం చెప్పుకోవాలి. డాక్టర్ వైఎస్సార్ ప్రతిపక్ష నేతగా ఉన్న కాలంలో గానీ, ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గానీ జగన్ మోహన్‌రెడ్డి బెంగళూరు కేంద్రంగానే వ్యాపారాలు చేసు కున్నారు తప్ప హైదరాబాద్‌లో లేరు. తండ్రి చనిపోయిన తర్వాత ఆయన రాజకీయాల్లో క్రియాశీల పాత్రను పోషించ వలసిన అనివార్యత ఏర్పడినప్పుడే ఆయన మకాం హైదరా బాద్‌కు మారింది. జగన్ మోహన్‌రెడ్డి స్థాపించిన భారతి సిమెంట్స్, జగతి పబ్లికేషన్స్ సంస్థల్లో ఇతరులు పెట్టుబడులు పెట్టడం వెనుక క్విడ్ ప్రోకో దాగున్నదనే ఆరోపణలు తెచ్చి కాంగ్రెస్ – టీడీపీ కుమ్మక్కయి ఆయనపై అక్రమ కేసులు పెట్టి పదహారు నెలలు జైలుకు పంపాయి. ఆ సంస్థలు గడిచిన పదహారు పదిహేడేళ్లుగా విజయవంతంగా నడుస్తూ మదుపరులకు లాభాలు తెచ్చి పెట్టడం క్విడ్ ప్రోకో ఆరోపణల్లోని బూటకత్వాన్ని ఎండగట్టింది.

# జన్వాడలో సోదాలు చేసి..

## రాయదుర్గంలో రచ్చ చేయడం సరికాదు: భారాస

మొదటిపేజీ తరువాయి
"కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల జన్వాడలో సొంతిల్లు కట్టుకొని గృహప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులంతా అక్కడ కలుసుకున్నారు. పోలీసులు మాత్రం అక్కడ సీన్ మొత్తం మార్చారు. కేటీఆర్ ఎదుగుదల ఓర్వలేకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారు. అక్కడ కేవలం 4 బాటిళ్లు మాత్రమే ఉన్నాయి. దీనికి అంత రాద్ధాంతం చేయాల్సిన అవసరం ఏముంది? నాలుగు బాటిళ్లు ఎక్కువగా ఉన్నాయని కేసు నమోదు చేస్తామన్నారు. అంతవరకు బాగానే ఉంది. డ్రగ్స్, క్యాసినో ఇవన్నీ తెరమీదకు ఎందుకు తీసుకొస్తున్నారు? జన్వాడ ఎక్కడుంది. గేటెడ్ కమ్యూనిటీలోని రాజ్ పాకాల ఇల్లు ఎక్కడుంది. అక్కడ పార్టీలు జరిగితే.. ఇక్కడ సోదాలు చేయడమేంటి? రాజకీయాల్లో విమర్శ, ప్రతి విమర్శలు ఉంటాయి. కానీ, వ్యక్తిగతమైన కక్షలు రాజకీయాల్లో మొదటిసారి చూస్తున్నా. సెర్చ్ వారెంట్ లేకుండా బలవంతంగా ఇంట్లోకి వెళ్లడం ఏంటి? ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? కచ్చితంగా దీనిపై న్యాయ పోరాటం చేస్తాం. ఇలాంటి ఉద్దేశ పూర్వక కుట్రలకు స్వస్తిపలకాలి" అని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

### స్కామ్‌లను ప్రశ్నిస్తున్నందుకే: వేముల ప్రశాంత్‌రెడ్డి

కాంగ్రెస్ నేతల స్కామ్‌లను ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ బంధువులను రేవంత్‌రెడ్డి టార్గెట్ చేశారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కుటుంబ సభ్యులను లాగుతున్నారని మండిపడ్డారు. "తనిఖీల్లో డ్రగ్స్ లాంటివి దొరకలేదు. కేవలం 7 బాటిళ్లు ఉన్నాయి. 4 బాటిళ్లు ఎక్కువగా ఉండడంతో కేసు నమోదు చేస్తున్నాం అని పోలీసులు అన్నారు. జన్వాడలో పార్టీ జరిగితే, గేటెడ్ కమ్యూనిటీలో సోదాలు చేస్తున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా ఇంట్లోకి వెళ్లి, వాళ్లే ఏదో పెట్టి.. ఇదిగో దొరికిందంటూ కొత్త వివాదానికి తెరలేపుతారేమో. మా న్యాయవాది, లేదా ఓ జడ్జి సమక్షంలో సోదాలు చేయండి. ఓ పెద్ద నేత నేతృత్వంలో ఇదంతా జరుగుతోందని మాకు తెలుసు. నలుదిక్కులా కెమెరాలు పెట్టి తనిఖీలు చేయండి. లేదంటే తక్షణమే అక్కడ సోదాలు ఆపండి" అని వేముల డిమాండ్ చేశారు.

### ఇది కావాలని చేస్తున్న కుట్ర: శ్రీనివాస్‌గౌడ్

" తెలంగాణలో ప్రతి కార్యక్రమానికి మద్యం సహజం. విదేశాలకు ఎవరైనా వెళ్తే 3 బాటిళ్లు తెచ్చుకోవచ్చు. అలా ఏడాదికి రెండుమూడు సార్లు వెళ్తే ఓ 10 బాటిళు దాటుతాయి. ఆమాత్రం దానికి జన్వాడలో సోదాలు చేసి.. రాయదుర్గంలో రచ్చ చేయడం సరికాదు. ఇది కావాలని చేస్తున్న కుట్రగా అనిపిస్తోంది. ఇలాంటి చర్యలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది" శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# పెట్రోల్ బంకులో లైటర్ వెలిగించిన ఆకతాయిలు..



నాచారం,
మద్యం మత్తులో ఉన్న ఇద్దరు ఆకతాయిలు పెట్రోల్ బంకులో హల్‌చల్ చేశారు. వాహనదారులు తమ వాహనాలకు పెట్రోల్ కొట్టించుకుంటూ ఉండగా తన వద్ద ఉన్న లైటర్‌ను వెలిగించాడు. దీంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అప్రమత్తమైన పెట్రోల్ బంక్ నిర్వహకులు మంటలను ఆర్పడంతో ప్రమాదం తప్పింది. లేదంటే ఊహకందని విధ్వంసం చోటు చేసుకునేంది. ఈ షాకింగ్ ఘటన నాచారంలో శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజే వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్‌లోని నాచారం పీఎస్ పరిధిలో పెట్రోల్ బంకులో పెను ప్రమాదం తప్పింది. మల్లాపూర్‌లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో ద్విచక్ర వాహనానికి పెట్రోల్ పోస్తుండగా మద్యం మత్తులో ఉన్న ఇద్దరు ఆకతాయిలు పెట్రోల్ బంకు వద్దకు వచ్చారు. వీరిద్దరూ డేరింగ్‌కు సంబంధించి బెట్ట కాశారు. అరుణ్ వద్ద లైటర్ ఉండటంతో చిరన్‌ని వెలిగిస్తావా అని అడిగాడు. నీకు దమ్ముంటే వెలిగించు చూద్దాం.. అని రెచ్చగొట్టాడు. దీంతో రెచ్చిపోయిన చిరన్ లైటర్‌ను వెలిగించాడు. దీంతో పక్కనే పెట్రోల్ నింపుతున్న వాహనంలో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన బంకు సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. మంటలు చెలరేగిన సమయంలో అక్కడ ఓ మహిళ, మరో చిన్నారితో సహా పలువురు వ్యక్తులు ఉన్నారు. దీనిపై సమాచారం అందుకున్న నాచారం పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సబ్-ఇన్‌స్పెక్టర్ %ాఖ% మైబెల్లీ సియాసట్ కామ్ నిందితులు చిరన్, అరుణ్ ఇద్దరినీ అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిద్దరూ బీహార్‌కు చెందిన వారుగా తెలిపారు. గంజాయి మత్తులో ఉన్న యువకులు నిప్పు పెట్టినట్లు తెలుస్తోంది.

# మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటోంది? : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
మూసీ పునరుజ్జీవానికి మాత్రమే ప్రభుత్వం వద్ద పైసలు ఉన్నాయి. ఇందుకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేయనున్నట్లు సీఎం చెప్పారు. మూసీ పునరుజ్జీవం ఎవరి కోసం చేస్తున్నారు స్థిరాస్థి వ్యాపారానికి కాదా మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటోంది. మూసీ బ్యూటిఫికేషన్‌కు మేము వ్యతిరేకం కాదు.. లూటిఫికేషన్‌కే వ్యతిరేకం. ఇక్కడి నిర్వాసితులకు భారాస అండగా ఉంటుంది" అని కేటీఆర్ తెలిపారు.

# మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఈ కేసులు : కేటీఆర్



బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తోందని, ఇలాంటి బెదిరింపులకు తాము భయపడబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. జన్వాడ రాజ్ పాకాల ఇంట్లో జరిగిన ఫ్యామిలీ ఫంక్షన్ ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ సందరరేగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుంటే.. వాటిపై బీఆర్ఎస్ మానసిక దెబ్బ తీసేలా మా కుటుంబ సభ్యులపై కేసులు పెడుతోంది. జన్వాడలో నా బావమరిది విల్లా కాదు. ఇల్లు. నా బావమరిది రాజ్ పాకాల ఉంటున్న సొంత ఇంట్లో దీపావళి పండుగ సందరరేగా దావత్ చేసుకోవడం తప్పా గ ృహ ప్రవేశం సందరరేగా బంధువులను పిలిచి దావత్ ఇచ్చారు. కొందరు రేవ్‌పార్టీ అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అటు ప్రభుత్వం,మీడియా,సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు. అసలు రేవ్ పార్టీ అంటే అర్థం తెలుసా? వ ృద్ధులు, చిన్న పిల్లలతో సహా కుటుంబం మొత్తం బంధుమిత్రులతో కలిసి ఉంటే దాన్ని రేవ్ పార్టీ అని ప్రచారం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు'అని కేటీఆర్ మండిపడ్డారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో చెప్పండి ముందు

మొదటిపేజీ తరువాయి
అసలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో స్పష్టం చేయాలని కిషన్‌రెడ డిమాండ్ చేశారు. సమాజంలో చేతివృత్తులు కనుమరుగవుతున్న నేపథ్యంలో వారికి ప్రధాని మోడీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న క్రమంలోనూ చేతివృత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటికి గ్రామాల్లో అనేక వర్గాల ప్రజలు ఒక కుటుంబంలా జీవనం కొనసాగిస్తున్నారని, చేతివృత్తులను ఆదుకోవడం కోసం ప్రధాని మోడీ ముద్ర యోజన, స్వనిధి, విశ్వకర్మ యోజన పేరుతో చేతివృత్తులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. విశ్వకర్మ యోజన కింద కేంద్రప్రభుత్వం కోట్లాది మంది ప్రజలకు నైపుణ్య శిక్షణ, పరికరాలు, ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో వేలాది మందికి నైపుణ్య శిక్షణ, పరికరాలు అందించడంతోపాటు ఆర్థిక సాయం కూడా అందజేస్తామన్నారు.

# మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారు.. కాంగ్రెస్ నేతల వార్నింగ్..!

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని కాంగ్రెస్ నేతలు తేల్చి చెప్పారు. దమ్ముంటే మూసి ప్రక్షాళనపై చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారని వారు హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ పునర్జీవనానికి మద్దతుగా అడ్డగూడూరు మండలం మానాయికుంట వద్ద కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రను నిర్వహించింది. ఈ యాత్రలో భువనగిరి పార్లమెంటుసభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం పాల్గొన్నారు. వేలాది మందితో కలిసి మానాయకుంట నుంచి మూసీ బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మూసీ ప్రక్షాలను కొనసాగించాలని ప్లకార్డులతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు.మూసీ నదిలో కలిసే వ్యర్థాలు, కలుషితాలతో పరివాహక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉండి బీఆర్ఎస్ మూసీ ప్రక్షాళన చేయలేదని.. ఇసుక ప్రక్షాళన మాత్రమే చేశారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఎవరు అడ్డుపడిన మూసీ ప్రక్షాళన మాత్రం ఆగదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. మూసీ పునర్జీవంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని పిలుపు ఇచ్చారు.మురికి కూపం నుంచి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం చేస్తుంటే, ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయ స్వార్థంతో ప్రతిపక్షాలు మూసీ పునర్జీవం ను రాజకీయం చేయడం సరికాదని అన్నారు. మూసీ పునర్జీవనంపై ప్రజల మద్దతు కోసం పెద్ద ఎత్తున సదస్సులు నిర్వహిస్తామని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. లక్ష మంది రైతులతో బహిరంగ సభలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ నేతలు ఇక్కడనేమో రాజకీయం , ఢిల్లీలో గొప్పలు చెప్తున్నారని ఎంపీ చామల అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది.. మూసీ ప్రక్షాళన కాదు.. ఇసుక ప్రక్షాళన అని ఎమ్మెల్యే మందుల సామేల్ విమర్శించారు. మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే ప్రతిపక్ష పార్టీలపై తిరగబడతామని ఆయన హెచ్చరించారు. మూసీ నదిని ప్రక్షాళన చేయకుండా బీఆర్ఎస్ నేతలు ఇసుకతో కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. రాజకీయ స్వార్థంతో ప్రతిపక్షాలు మూసీ ప్రక్షాళనలను రాజకీయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

# బీసీ కమిషన్ బృందానికి ఘన స్వాగతం





**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 27 :**
తెలంగాణలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఉమ్మడి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్న తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బ ృందం ఆదివారం నిజామాబాద్ నగరానికి చేరుకుంది.స్థానిక రోడ్లు,భవనాల శాఖ అతిథి గ ృహం వద్ద బీ.సీ కమిషన్ బ ృందానికి జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు.కమిషన్ చైర్మన్ నిరంజన్ నేత ృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మిలు విచ్చేయగా,అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,జిల్లా వెనుకబడిన తరగతుల అభివ ృద్ధి అధికారిణి స్రవంతి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా అధికారులతో భేటీ అయ్యి స్థానిక పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. అనంతరం బీసీ కమిషన్ బ ృందం సభ్యులు శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం సందర్శన కోసం బాసర పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్లారు.సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణను పూర్తి చేసుకుని తిరిగి నిజామాబాద్ కు చేరుకోనున్న బీ.సీ కమిషన్ బ ృందం స్థానికంగా రాత్రి బస చేయనుంది.ఈ నెల 29 (మంగళవారం) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిజామాబాద్ సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి అభిప్రాయ సేకరణ జరుపనున్నారు.ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు, మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.00 గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల దామాషాపై తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా కమిషన్ కు నివేదించవచ్చని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు.స్వాగతం పలికిన వారిలో బీసీ అభివ ృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

# అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి లోకేశ్




**కబురు న్యూస్,హైదారాబాద్,అక్టోబర్ 27 :**
అమెరికా పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడుపుతున్నారు.ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతున్నారు.ఇదిలావుండగా అట్లాంటాలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరించనున్నారు.దీపావళి పర్వదినం గురువారం (అక్టోబర్ 31) నాడు స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది.

# బోధన్ పట్టణ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఏసీపీ కి వినతిపత్రం...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్26..**
బోధన్ పట్టణ ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని ఏఐపిఎస్యు నాయకులు ఆదివారం ఏసీపీ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా ఏఐపీఎస్యు రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బోడ అనిల్, మన్నెకుమార్,సాయికుమార్ లు మాట్లాడుతూ...ఈ నెల 25న రాత్రి పట్టణంలోని సంక్షేమ హాస్టల్ నుండి క్యాటారింగ్ యజమాని విద్యార్థులకు డబ్బు ఆశ చూపించి క్యాటరింగ్ కు తీసుకెళ్లడం జరిగిందని, గమనించిన ఏఐపీఎస్యు విద్యార్థి సంఘం నాయకులు మైనర్ విద్యార్థులను అర్ధరాత్రి క్యాటరింగ్ కొరకు హాస్టల్ నుండి తీసుకువెళ్లడం ఏంటని ప్రశ్నించగా, విద్యార్థి సంఘ నాయకుడి పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, అసభ్యకర పదజాలం వినియోగించారని తెలిపారు. విద్యార్థి సంఘ నాయకుడు సాయికుమార్ మొబైల్ లాక్కొని కొట్టడం జరిగిందన్నారు. విషయాన్ని స్థానిక పట్టణ పోలీసులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. పోలీసుల రాక ఆలస్యం కావడంతో విద్యార్థి సంఘం నాయకుడు డయల్ 100కి కాల్ చేయడం జరిగిందన్నారు. సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ హబీబ్, సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పూర్తిస్థాయి విచారణ చేపట్టకుండా తిరిగి కంప్లైంట్ చేసిన ఏఐపీఎస్యు విద్యార్థి సంఘం నాయకుడు సాయికుమార్ పై ఎస్సై హబీబ్ ఖాన్, కానిస్టేబుళ్లు కొట్టడం బాధాకరమన్నారు. ఈ దాడిలో సాయికుమార్ మూడున్నర గ్రాముల వెండి బ్రాస్లెట్,1500 రూపాయలు



నగదు పోయినట్లు తెలిపారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన విద్యార్థి సంఘం నాయకుడిపై దాడి చేయడమే కాకుండా చిత్రహింసలు పెట్టిన ఎస్సై హబీబ్, ఐదుగురు కానిస్టేబుల్ లపై చర్యలు తీసుకోవాలన్నారు. తమకు న్యాయం జరగకుంటే, హ్యూమన్ రైట్స్ కమిషన్ ని ఆశ్రయిస్తామని తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు రామ్ చందర్, చిన్న హన్మాండ్లు, మోసిన్, గోపాల్, నాగేష్, రవి తదితరులు ఉన్నారు.

# భారీగా పెరిగిన వంటనూనెల ధరలు



**కబురు న్యూస్,హైదరాబాద్,అక్టోబర్ 27 :**
దీపావళి పండుగకు ముందు వంటనూనెల ధరలు అమాంతం పెరిగాయి.గత నెలలో రూ 100 గా ఉన్న లీటర్ పామాయిల్ ధర 137 కి చేరగా,సోయాబీన్ 120 నుంచి 148,సన్ఫ్లవేర్ 120 నుంచి 149,ఆవ నూనె 140 నుంచి 181,వేరుశనగ నూనె 180 నుంచి 184 మేర పెరిగాయి.దేశీయంగా నూనె గింజల సాగు పెద్దగా లేకపోవడం,దిగుమతి సుంకాల పెంపుతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.కొత్త పంట వచ్చే వరకూ ధరలు దిగిరావని అంచనా వేస్తున్నారు...

# మేడారం సమ్మక్కసారలమ్మ చిన్న జాతర తేదీలు ఖరారు




**కబురు న్యూస్,వరంగల్,అక్టోబర్ 27 :**
ఆదివారం రోజున సమావేశమై తేదీలను ఖరారు చేసిన పూజారులు,వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి నాలుగు రోజుల పాటు చిన్న జాతర,మేడారం జాతర జరిగిన మరుసటి ఏడాది మినీ జాతర ఆనవాయితిగా వస్తుందన్నారు.మేడారం సమ్మక్క,సారలమ్మ మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మినీ జాతరను వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించాలని మేడారం పూజారులు నిర?యించారు.మేడారం జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది.ఈ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు.తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా అమ్మవార్ల దర్శనం కోసం వస్తారు.మేడారం జాతర జరిగిన ఏడాది తర్వాత చిన్న జాతరను నిర్వహిస్తారు.ఇది ఆనవాయతీగా వస్తోంది.మిని జాతరకు సమావేశమైన పూజారులు తేదీలను ప్రకటించారు.జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించాలని రాష్ట్ర దేవాదాయ శాఖను మేడారం పూజారుల సంఘం కోరింది.

# వైభవోపేతంగా శతగళ ఆరాధన ఉత్సవం...





**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్27..**
బోధన్ పట్టణంలో సద్గురు త్యాగరాజ స్వామి శతగళ ఆరాధన ఉత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలనీ కి చెందిన ప్రతాప కుటుంబీకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థం సద్గురు త్యాగరాజ స్వామి శతగళ ఆరాధన ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. సంగీత విద్వాంసురాలు స్వప్నరాణి సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 100మంది సంగీత కళాకారులు పాల్గొని త్యాగరాజ కీర్తనలు పాడారు. అతిథులుగా పట్టణ సీఐ వెంకటనారాయణ, సంగీత విద్వాంసులు రాకేష్ వైద్య, యాదవ్ రావు, కాసర్ల నరేష్ లు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ కోర్టు న్యాయమూర్తి శేషతల్ప సాయి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా కార్యక్రమంలో పాల్గొన్న సంగీత కళాకారులకు సర్టిఫికెట్లు, మెమోంటో లు అందజేశారు. అనంతరం న్యాయమూర్తి శేష తల్ప సాయి మాట్లాడుతూ బోధన్ పట్టణంలో త్యాగరాజ స్వామి ఆరాధన కీర్తనల కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ప్రతాప గౌరి శంకర శాస్త్రి, శ్రీనివాస్, ఉదయశ్రీ, దీప్తిశ్రీ రాధ లను అభినందించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ మందిరం కమిటీ ప్రతినిధులు వెంకట శర్మ, లక్ష్మణ్, శంకర్, రామరాజు, ప్రతాప కుటుంబీకులు కావ్యశ్రీ, గీతా లక్ష్మీ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అడ్డా-ఇందూర్ జిల్లా





**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...**
ఇందూర్ జిల్లా జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లని,క్రీడాలను,క్రీడాకారును ప్రోత్సాహించడంలో తన వంతు క ృషి చేస్తానన్నారు.జార్జియో బాటుమిలో జరిగిన ఓపెన్ ఇంటర్నేషనల్ ఉషు టోర్నమెంట్ సబ్ జూనియర్,జూనియర్ కేటగిరిలో సిల్వర్,బ్రౌన్ మెడల్స్ సాధించిన ఆకాంక్ష యాదవ్,ఫారియా ఖాన్,సాయి దిక్షిత్ లను ఆదివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దన్పాల్ మాట్లాడుతు,ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాలకు పుట్టినిల్లని,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రానించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చిన ఎండల సౌందర్య,నీఖత్ జరీన,ఆనంద్ లాంటి వాళ్ళు ఎందరో ఉన్నారని గుర్తు చేసారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడాల్లో కూడా రాణించడం వాళ్ళ విద్యార్థులు మానసికంగా,శారీరకంగా ద ృడంగా ఉంటారని అన్నారు.ఉషు క్రీడాలో మెడల్స్ సాధించిన ఆకాంక్ష యాదవ్,ఫారియా ఖాన్,సాయి దీక్షిత్ లు ఇంకా ఉన్నత శిఖరాలు అవరోదించాలని కన్న తల్లి తండ్రులకు,ఇందూర్ జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడానికి క ృషి చేస్తున్న అబ్దుల్ ఓమర్ కోచ్ ను ప్రతేకంగా అభినందించడం జరిగింది.

# క్రీడకారులు క్రీడా సూార్తీతో రాణించాలి... ఆర్సి ఓ సత్యనారాయణ రెడ్డి

**- అండర్ 14 గురుకుల క్రీడా పోటీలు ప్రారంభం..**

**కబురు న్యూస్,నిజామాబాద్ రూరల్,అక్టోబర్ 27 :**



మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లాస్థాయి అండర్ 14 క్రీడా పోటీలను జిల్లాలోని కంజరలో ఆదివారం ఆర్ సి ఓ సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల క్రీడాకారులకు శారీరక, మానసిక ప్రశాంతత దొరుకుతుందని, క్రీడాకారులు క్రీడా సూార్తీతో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి గురుకుల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ బయలుదేరిన మాల మహానాడు నాయకులు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 27**
ఎస్సీ వర్గీకరణకు నిరసనగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు బాన్సువాడ మాల మహానాడు నాయకులు ఆదివారం వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందరరేగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల మాలలు తీవ్రంగా నష్టపోతారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నర్సింలు, వెంకటేష్, సాయిలు, మేకల సాయిలు, ప్రశాంత్, మన్నే చిన్న సాయిలు, వినోద్, గంగారం శివయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచంలోనే ఖరీదైన బియ్యం

**కబురు న్యూస్,హైదారాబాద్,అక్టోబర్ 27 :**
జపాన్ లో పండించే కిన్మెమాయి అనే రకానికి చెందిన ఈ బియ్యం ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన బియ్యం.జపాన్ లోని టోయో రైస్ కార్పొరేషన్ ఐదు రకాల వరి వంగడాలను ప్రత్యేకంగా అభివ ృద్ధి చేసి పండిస్తోంది.ఈ బియ్యం కిలో ప్యాకెట్లలోను,బస్తాల్లో కాకుండా,140 గ్రాముల ఆరు సాచెట్లు నింపిన ప్యాకెట్లలో విక్రయిస్తుండటం విశేషం.ఈ బియ్యం ధరలు కిలోకు 109 డాలర్ల నుంచి 155డాలర్ల వరకు ఉంటాయని సమాచారం.



## ఎల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ బీట్ రోడ్ పనుల నిర్మాణ కు శంకుస్థాపన

**– కోనంపేట ప్రజల దశాబ్దాల కళ చిరకాలిక కోరిక**

**కబురు న్యూస్, మంచిర్యాల జిల్లా అక్టోబర్ 27**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నల మండల కేంద్రం లోని మన్నెగూడెం టు కోనంపేట గ్రామంలో రెండు కోట్ల 43 లక్షల బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి హాజరయ్యారు.కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిపనులను ప్రారంభించారు.ఈ సందరరేగా,మాట్లాడుతూ,,అన్ని మండలాలలో ఉన్న సమస్యలన్నీటిని పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివ ృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు.అనంతరం నెన్నల మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ పనులు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు?

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**కబురు న్యూస్, కరీంనగర్ రూరల్ అక్టోబర్ 27**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చింతల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమకారులకు, ఉద్యమకళాకారులకు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు ఫోరం ప్రధానకార్యదర్శి హన్మాన్ సింగ్, ఉద్యమకారులు పాకాల రాజయ్య, మూల మల్లేశం, పాక వెంకటేశం, సొల్లు ఓదెలు, దేవి వీరేశం, పుట్ట శ్రీనివాస్, చొప్పదండి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కబురు న్యూస్, రామడుగు 27 అక్టోబర్**
2012-13 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రామడుగు గ్రామంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్ కే మల్ రెడ్డి హాజరైనవిద్యార్థిని,విద్యార్థులు తమ జీవన శైలిని,తమ అనుభవాలను ఒక్కొక్కరుగా తమ గురువుల ముందు వివరించారు.అంతేకాకుండా జీవితంలోని కష్టసుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు.ఈ సందరరేలో పూర్వ విద్యార్థుల్లో ఒకరైన తనదైన శైలిలో తన స్నేహితులందరికీ ధైర్యం కల్పించి,స్నేహితులకు ఏ ఆపదవచ్చిన ఒకరికి ఒకరు తోడుగా ఉండి తమకున్న కష్టాలను తప్పించాలని తన తోటి స్నేహితులతో పంచుకున్నారు.తమకు పాఠ్యాలు నేర్పిన గురువులందరిని సన్మానించారు.విద్యార్థులందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునీ.తెగఆనందపడ్డారు.అనంతరం.స్నేహితులందరికీ పలు రకాల వంటలు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విద్య బోధించిన గురువులు, 2012-

2013సంవత్సరం10.వతరగతికి.సంభందించినవిద్యార్థిని,విద్యార్థులు.పెద్దఎత్తునపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఉపాధ్యాయుని.ఉపాధ్యాయులు కే మల్ రెడ్డి. హనుమాన్లు. బ్రహ్మం.శారద.సువిత.పలువురుగురువులు.విద్యార్థులు.విద్యార్థినులు సహకారం తోనే ఈకార్యక్రమాన్నివిజవంతంగా.నిర్వహించాంఅని.పేర్కొన్నారు...

# టపాసుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి...

**– ఏసీపీ శ్రీనివాస్..**

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్27..**
బోధన్ పట్టణంలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు తప్పనిసరని,అనుమతులు తీసుకోకుంటే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో టపాసుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏసిపి శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడారు. రాబోయే దీపావళి పండుగ సందరరేగా పట్టణంలో ఏర్పాటు చేస్తున్న టపాసుల విక్రయదారులు సంబంధిత పోలీస్, ఫైర్ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క దుకాణ దారుడు నియమ నిబంధనలు తప్పక



పాటించాలన్నారు. టపాసుల దుకాణాలను సంబంధిత ఖాళీ ప్రదేశాల్లో నెలకొల్పాలని, ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్వోసీ సర్టిఫికెట్ పొందుపర్చాలని



పేర్కొన్నారు. నిర్లక్ష్యం వహిస్తే భారీ ఆస్తి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక నియంత్రణ సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల దగ్గర సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# భారత్ లో బెస్ట్ బ్యాంక్ గా ఎస్బిఐ

**కబురు న్యూస్,హైదారాబాద్,అక్టోబర్ 27 :**
దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ)కి అరుదైన ఘనత దక్కింది.దేశంలోనే అత్యుత్తమ బ్యాంక్గా ఎస్బీఐ నిలిచింది.ఈ మేరకు అమెరికాస్ గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024 బ్యాంకు ఆఫ్ ఇండియాగా ఎస్బీఐని ప్రకటించింది.వాషింగ్టన్లో అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్),ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశం సందరరేగా జరిగిన 31వ వార్షిక బెస్ట్ బ్యాంక్ అవార్డుల వేడుకలో గ్లోబల్ ఫైనాన్స్ ఎస్బీఐ బ్యాంక్ను 2024 ఏడాదికి భారత అత్యుత్తమ బ్యాంకుగా గుర్తించింది.ఎస్బీఐ చైర్మన్ సీఎస్ సెట్టీ ఈ




అవార్డును అందుకున్నారని బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది.అసాధారణ మైన సేవలను అందించడంతో పాటు తన కస్టమర్ల నమ్మకాన్ని సంపాదించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆర్థిక ప్రోత్సహాలను అందించినం దుకు ఎస్బీఐ బ్యాంక్ ఈ అవార్డును అందుకుంది.గ్లోబల్ ఫైనాన్స్ బెస్ట్ బ్యాంక్ అవార్డ్లను విశ్వసనీయత, సమగ్రతకు గౌరవంగా అందజేస్తారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి బ్యాంకులను గుర్తించి వాటికి ఈ అవార్డులను ప్రదానం చేస్తుంటుంది.22,500 పైగా బ్రాంచులు,62వేల ఏటీఎంలతో విస్త ృత నెట్వర్క్ను కలిగిన ఎస్బీఐ యోనో డిజిటల్ ప్లాట్ ఫారమ్ ద్వారా భారతీయ బ్యాంకింగ్ రంగంలో అభివ ృద్ధిని బలోపేతం చేస్తుంది.

# అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న గంధం రాజేష్

### అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న గంధం రాజేష్

**కబురు న్యూస్,బోధన్,అక్టోబర్ 27 :**
హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ లో జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, సినీగేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ చేతుల మీదుగా డా బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు-2024 అందుకున్న తెలంగాణ గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,జర్నలిస్ట్ గంధం రాజేష్ అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ,ఎస్సి, ఎస్టీ,బిసి, & మైనారిటీల సాహిత్యన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు,సంఘసేవకులకు, కవులకు, రచయితలకు మరియు స్వచందసంస్థలకు ఈ అవార్డు అందజేస్తున్నట్లు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రం నుండి సుమారుగా 300మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్




కి హాజరైనారని తెలియజేశారు.దళిత సామజిక వర్గానికి చెందిన గంధం రాజేష్ అందిస్తున్న సేవలను గుర్తించి ఆయనకు సెలెక్షన్ కమిటీవారు నేషనల్ అవార్డు అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమానికి సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రలైన ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు,కేరళ,కర్ణాటక,& పుదీచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 300మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరైయ్యారని తెలియజేశారు.

# ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ నిరుపేద కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం



**కబురు న్యూస్, మంచిర్యాల జిల్లా అక్టోబర్ 27**
మంచిర్యాల జిల్లా రామక ృషా?పూర్ ప్రాంత నివాసి,చేతి శ్యామ్-శైలజ దంపతుల చిన్న కుమారుడు దుర్గ వరుణ్ వయసు మూడు సంవత్సరాలు,అతడు,వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు వేడిగా ఉన్న పెద్ద సాంబార్ పాత్రలో,,పడగా,ఒళ్లంతా తీవ్ర గాయాలు అయినాయి.వారం రోజుల నుంచి మంచిర్యాలలోని మాతా పిల్లల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.బాబు ఆరోగ్య పరిస్థితి ఇబ్బందిగా ఉంది.వైద్య ఖర్చులకోసం ప్రతిరోజు సుమారుగా 20 నుంచి 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.పేద కుటుంబం కావడంతో శ్యామ్ కి ఇది శక్తికి మించిన భారం అవుతున్నది.ఈ విషయం తెలుసుకున్నటువంటి ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చేతి శ్యామ్ కుటుంబానికి,20,000,ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్ రూపంలో అందించడం జరిగిందిఇంకా ఎవరైనా దాతలు ఉంటే స్పందించి అకౌంట్ నంబర్ 62182861153, రామక ృషా?పూర్ బ్రాంచ్,ఐఎఫ్సి కోడ్,ఎస్బిఐఎన్ 0020895 ఈ అకౌంట్ నెంబర్ కి అమౌంట్ పంపించగలరు.ఫోన్ పే కానీ గూగుల్ పే కానీ 9642330742,చేతి శ్యామ్, నెంబర్ కి పంపించగలరు..ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సట్ల మహేందర్,అధ్యక్షుడు కే తిరుపతి,సభ్యులు జెట్టి శ్రీనివాస్,బండారి భూమేష్, బీనవేన సంపత్,మోటం తిరుపతి,బొక్కల తిరుపతి,ఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వికాసాన్ని పంచుతున్న సరస్వతీ శిశు మందిరాలు

**-చదువులకే పరిమితం కాకుండా ధ్యానం, విజ్ఞానం వీటి ప్రత్యేకత-**
**-అనుభవాలు విజయాలు సమీక్షించుకుంటూ చక్కటి ఫలితాలు సాధించాలి -**
**-మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు -**

**కబురు న్యూస్, గజ్వేల్ అక్టోబర్ 27,**
సరస్వతీ శిశు మందిరాలు విద్యా వికాసాన్ని పంచుతూ సమాజంలో తమదైన ప్రత్యేకత చాటుకుంటున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ సరస్వతి శిశు మందిర్ లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం, అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబుతో కలిసి చేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో తనదైన ముద్ర వేసుకుంటున్న సరస్వతి శిశు మందిరాలు సమాజంలో విద్యా యజ్ఞం లక్ష్యంగా, విద్యార్థుల అభ్యున్నతి, వికాసం, ప్రకాశంతో ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా తమదైన శైలిలో ప్రత్యేక శిక్షణ, నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్న సరస్వతి శిశు మందిరాలు భిన్నమైన పాత్ర పోషిస్తూ విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతూ జాతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. మిగతా పాఠశాలలకు భిన్నంగా అడుగులు వేస్తున్న ఈ పాఠశాలలు జాతీయ భావాన్ని పెంపొందిస్తూండగా, ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర? మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా గజ్వేల్ సరస్వతి శిశు మందిర్ అభివ ృద్ధికి క ృషి చేస్తున్న డాక్టర్ నరేష్ బాబును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్ రహీం, ప్రబంధకారిణి, అధ్యక్షులు డాక్టర్ పద్మజ్యోతి, కార్యదర్శి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, శిశు మందిర్ నిర్వాహకులు డాక్టర్ మీలా శ్రీధర్, దొంతి నరేష్, బిజెపి నాయకులు గురువారెడ్డి, నందన్ గౌడ్, పేర్ల శ్రీనివాస్, మనోహర్ యాదవ్, ఎల్కంటి సురేష్, కమ్మరి శీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

కబురు KABURU TELUGU DAILY

సోమవారం అక్టోబర్ 28 2024

# విట్టంపేట వరద కెనాల్ లో యశోద ఆసుపత్రి డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డిగల్లంతు .



కబురు న్యూస్, మెట్ పల్లి, అక్టోబర్ 27.
జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలంలోని విట్టంపేట గ్రామ శివారులో గల వరద కెనాల్ లో మెట్పల్లి పట్టణంలోని యశోద హాస్పిటల్ లో డాక్టర్ గాపనిచేస్తున్న ఉదయ్ కిరణ్ రెడ్డి స్నానం చేయడానికి దిగిన గల్లంతయినట్లు మెట్పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఉదయం మెట్పల్లి పట్టణంలో శ్రీ సాయి నివాస్ పనిచేస్తున్న డాక్టర్ అశోక్ రెడ్డి, పట్టణంలో యశోద హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి, యశోద ఆసుపత్రిలో పనిచేసిన ప్రశాంత్ కుమార్ తో పాటు సాయి లక్ష్మీనివాస్ ఆసుపత్రి యజమాని అయిన ఆత్మకూరి రాజు, డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి బంధువైన లింగాల లిఖిత్ రెడ్డి కలిసి రెండు కాళ్లలో మెట్ పల్లి మండలంలో మెట్ల చిట్టాపూర్ గ్రామానికి వెళ్లి అచ్చట ఈత కళ్ళు త్రాగినట్లు తెలిపారు . తిరిగి మెట్పల్లికి వస్తుండగా మార్గమధ్యంలో ఉన్న విచ్చంపేట శివారులోని వరద కెనాల్ వద్ద ఆగి టికెనాల్లో స్నానం చేద్దామనుకొని జనాలు వద్దకు వెళ్లి ఐదుగురు నుండి డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ ఇద్దరు కలిసి జనాల్లోకి వెళ్లి ఇంకా కొట్టుచుండగా ఉదయ్ కిరణ్ రెడ్డి ఓకే సారీ వరద కాలువ వరదరాగా అతడు ఊపిరి ఆడక నీళ్లలో మునిగి కొట్టుకపోగా, ప్రశాంత్ కుమార్ చూసి వెంటనే పైకి వచ్చి మిగతా వారికి తెలుపగా అట్టి వారాలు పోలీసులకు తెలియ వచ్చినట్లు తెలిపారు . వెనువెంటనే డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సి . ఐ నిరంజన్ రెడ్డి, మెట్పల్లి ఎస్సై చిరంజీవి తో ఘటన స్థలానికి వచ్చి ఎంత వెతికిన దొరకకపోవడంతో వెంటనే ఫైర్ స్టేషన్ వారికి సమాచారం అందించి వారిని రప్పించి నీళ్లలో మునిగిపోయిన ఉదయ్ కిరణ్ రెడ్డి గురించి వెతుకుతున్నామని అన్నారు. నీళ్లలో కొట్టుకపోయిన డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి హనుమకొండ స్వస్థలంగా డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు .

## జీవితంపై విరక్తి చెంది వివాహిత ఆత్మహత్య.



కబురు న్యూస్, మెట్ పల్లి, అక్టోబర్ 27.
జగిత్యాల జిల్లా మెట్పల్లి సర్కిల్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్ లో జీవితంపై విరక్తి చెంది పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఇబ్రహీంపట్నం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం బండలింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డల జ్యోతి అనే వివాహిత గత పది సంవత్సరాలుగా షుగర్, హైబీపీతో మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నట్లు తెలిపారు . ఎన్ని హాస్పిటల్లు తిరిగిన ఆరోగ్యం బాగు పడకపోవడంతో జీవితంపై విరక్తి శనివారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి బండలింగాపూర్ గ్రామ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు.

## మల్లాపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన మెట్పల్లి డిఎస్పి




కబురు న్యూస్, మెట్ పల్లి, అక్టోబర్ 27.
వార్షిక తనిఖీలో భాగంగా ఆదివారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించి పలు సూచనలు మెట్పల్లి డి.ఎస్.పి చేసినట్లు మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి రణం ప్రతినిధితో అన్నారు. తనిఖీల్లో ఎస్ హెచ్ ఓ కార్యాలయం, పళ్ళు రికార్డ్స్ ను, రిసెప్షనన్, స్టేషన్ పరిసర ప్రాంతాలను,కేసుల పనితీరుపై ఆరా తీసినట్లు తెలిసింది. పిటిషన్ రిజిస్టర్ను, ప్రాపర్టీ రిజిస్టర్, పెండింగ్ లో ఉన్న కేసుల ఫైళ్లను, కోర్టులో ట్రా యల్ ఉన్న సీడీ ఫైళ్లను డి.ఎస్.పి పరిశీలించారు. కేసులో నిందితులకు శిక్షలు పడేలా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు చేపట్టాలని మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ కు సూచించారు. మల్లాపూర్ స్టేషన్ పరిధిలోని రౌడీషటర్, హిస్టరీ సీటర్లపై ఎప్పటికప్పుడు నిగా ఉంచాలని అన్నారు. పోలీస్ స్టేషన్లోని గ్రామాల్లో సైబర్ నేరగాళ్ల, గంజాయి , గుట్కా, గుడుంబా వంటిపై ప్రజలకు అవగాహన ఎప్పటికప్పుడు కల్పించాలని డిఎస్పి ఉమామహేశ్వరరావు అన్నారు., పోలీస్ స్టేషన్లోడి ఎస్ పి ఉమామహేశ్వర్, మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గంగులను పరామర్శించిన జువ్వాడి కృష్ణరావు



కబురు న్యూస్, కరీంనగర్:
మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాతృమూర్తి ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కరీంనగర్ పట్టణంలోని గంగుల నివాసంలో కమలాకర్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు అనంతరం కమలాకర్ ను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కృష్ణారావు సోదరుడు జువ్వాడి చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు

## ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

### - మండల అధ్యక్షుడు చింతల తిరుపతి



కబురు న్యూస్,ధర్మారం ఆక్టోబర్ 27
ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చింతల తిరుపతి అన్నారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చింతల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమకారులకు ఇవ్వాలని కోరారు.అంతేగాక ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ఈ యొక్క సమావేశంలో ఉద్యమకారులు ఫోరం ప్రధానకార్యదర్శి హన్మాన్ సింగ్, ఉద్యమకారుల నాయకులు పాకాల రాజయ్య గౌడ్, మూల మల్లేశం మల్లేశం గౌడ్, పాక వెంకటేశం, సొల్లు ఓదెలు, దేవి వీరేశం, పుట్ట శ్రీనివాస్, చొప్పదండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కబురు న్యూస్, నిజాంపేట్
నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గత రెండు వారల క్రితం మెట్టు బాలరాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయము తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ ఆదివారం రోజున వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా నిమిత్తం 5000 రూపాయలు 25 కిలోల బియ్యం ఆర్థిక సహాయం గా మృతుడు బాలరాజు కుమార్తె అయినా సౌమ్య కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, రామ్మోహన్, సుభాష్, రాజు,, మురళి, తదితరులు పాల్గొన్నారు

## హెచ్ యు సి లోఎబివిపి పై మరో సారి గెలిచిన ఎస్ ఫ్ ఐ విద్యార్థి సంఘం

- ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్



కబురు న్యూస్, నిజాంపేట్ ఆక్టోబర్27:
...... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు లో మూడోసారి తెల్లని జండలో ఎర్రని చుక్కను రెపరెప లడించిన సంఘం ఎస్ ఎఫ్ ఐ అనీ ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ అన్నారు. నిజాంపేట మండల కేంద్రంగా ఆదివారం రోజున విలేకరులతో వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఇతర విద్యార్థి సంఘాలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఘనవిజయం సాధించిందని అన్నారు. మూడోసారి విద్యార్థులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని గెలిపించరని శాస్త్రీయ విద్య ఈ దేశానికి ఎంతో అవసరమని మూఢనమ్మకాలను బలపరిచే విద్యార్థి సంఘాలను ఎస్ఎఫ్ఐ మట్టి లో కప్పేసిందనీ అన్నారు. ప్రతి యూనివర్సిటీలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ఘనవిజయం సాధిస్తుందని భగత్ సింగ్ నమ్మిన సిద్ధాంతన్ని చాకలి ఐలమ్మ, సావిత్రి భాయి పూలే, అంబేద్కర్ అల్లూరి సీతారామరాజు బాటలో నడిపిన పోరాటాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. విద్యార్థులను విజ్ఞానులుగా చేయడం ఎస్ ఎఫ్ ఐ యొక్క లక్ష్యం అని అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల శ్రీనివాస్ గౌడ్



కబురు న్యూస్, ఎండపల్లి ఆక్టోబర్27:
తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందరరేగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని వారు అన్నారు. ఉద్యమకారులకు 250 గజాల భూమితో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం ద ృష్టి సారించాలని వారు కోరారు. ఈ యొక్క విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్ ఎండపల్లి మండల అధ్యక్షురాలు జాడి విజయ ఉపాధ్యక్షురాలు తరాల విజయ తో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## "ఖని" మార్కెట్ లో హమాలీ కార్మికుల నిరసన.

- మూడేండ్లు గా కూలీ రేట్లు పెంచని హెుల్ సేల్ వ్యాపారులు.
- హమాలీలకు కూలీ రేట్లు పెంచకుంటె ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.
- జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు ఎం.ఎ. గౌస్ హెచ్చరిక.



కబురు న్యూస్, రామగుండం అక్టోబర్,, 27
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచకుంటె ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు ఎం.ఏ.గౌస్ హెూల్ సేల్ వ్యాపారులను హెచ్చరించారు. ఆదివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో ఆయన హమాలీలతో కలిసి హెూల్ సేల్ వ్యాపారుల మొండి వైఖరి పై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో దాదాపు రెండు వందల మంది హమాలీ వర్కర్స్ హెూల్ సేల్ వ్యాపారుల వద్ద గత ముప్పై సంవత్సరాలుగా పని చేస్తున్నారని, వారికి గత మూడు సంవత్సరాల క్రితం పెంచిన కూలీ రేట్లు చెల్లిస్తున్నారని, కూలీ రేట్లు పెంపు కాలపరిమితి ముగిసి సంవత్సరం గడిచినా ఇంత వరకు కూలీ రేట్లు పెంచాలని అడిగినా, డిమాండ్ లేఖలు ఇచ్చిన రేట్లు పెంచకుండా హెూల్ సేల్ వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. చాలిచాలని కూలి రేట్ల చెల్లింపు తో, వారు మార్కెట్ లో ఉన్న అధిక రేట్ల వల్ల నిత్యావసర వస్తువులు తెచ్చుకోలేక అనేక అవస్తలు పడుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే హెూల్ సేల్ వ్యాపారులు స్పందించి హమాలీ కార్మికుల కు కూలీ రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీష్,

## బీసీ వర్గాల ప్రయోజనం కోసమే కులగణన....



కబురు న్యూస్, ఖమ్మం అక్టోబర్ 27:
పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం వెనుకబడిన వర్గాల ప్రజలు గత పోరాటల ఫలితంగానే ఆర్థిక, ఉద్యోగం, రాజకీయ అవకాశాలు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం జరిగిందని బీసీ సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు పోశం నాగార్జున మరియు పాలేరు బీసీ సంఘం నాయకులు దాసరి వెంకన్న ,సాయిని వెంకన్న ,నిమ్మల శ్రీను ,అద్దంకి అప్పారావు ,బొంకూరి నాగార్జున ,నూకల హుస్సేన్ ,శీలంరామకృష? తెలిపారు. ఆదివారం పాలేరు గ్రామంలో జరిగిన బీసీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుండి రెండు నెలల పాటు ప్రభుత్వం నిర్వహించే కుల గణనను స్వాగతిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ అధికారులు ప్రతీ ఇంటికి వస్తారని, వారికీ మన వివరాలు, స్థితిగతులు తెలియజేయాలని సూచించారు. కుల గణన మనకు మైలు రాయి వంటిదని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కుల గణనపై బీహార్, కరా?టక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విధి విధానలపై అధ్యాయనం చేసిందని అన్నారు. జనాభాలో 56 శాతంగా ఉన్న బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం మనకు రాజకీయంగా, ఉద్యోగం, అవకాశాలు కల్పించాలంటే మనం కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఉంటూ ఐక్యమత్యంగా వ్యవహరించి, మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.త్వరలోనే అన్ని గ్రామాలలో బీసీ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. దానికి మీరంతా సహకరించాలని విన్నవించారు.

# 10 కోట్లు దాటిన బిజెపి సభ్యత్వం

- ప్రపంచ దేశాలకు భారత్ దిక్సూచి
- కేవలం నరేంద్ర మోడీ కే సాధ్యం
- మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు

కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 27





బిజెపి ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామంలోని 211 పోలింగ్ బూతులలో ప్రతి ఇంటికి పోతూ సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలలలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ముందు ఉందని అదేవిధంగా జమ్మికుంట మండలంలో విషయంలో కార్యకర్తలు ఉత్సవంతో పనిచేస్తున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో సభ్యత మండల ఇంచార్జ్ ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చిన్న మాది నరసింహారావు, పుల్లూరు ఈశ్వర్, వాసుదేవ రెడ్డి, కైలాసకోటి గణేష్, భీమిలి కిషన్ రావు, కావిటీ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు

# చల్లూరు లో 85వ బూత్ లో మాన్ కి బాత్ కార్యక్రమం..

- ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు..

కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 27.





వీణవంక మండలం చల్లూరు గ్రామంలో 85వ బూత్ లో ఆదివారం జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు నేరెళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు. మాన్ కీ బాత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులుకు, బిజెపి నాయకులు పూల గుచ్చాలు అందజేస్తూ, సాదర స్వాగతం పలుకుతూ,శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు , జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , సభ్యత్వ నమోదు జిల్లా కో కన్వీనర్ చెన్నమాధవునీ నరసింహారావు , మండల నాయకులు పెద్ది మల్లారెడ్డి ,ముత్యాల రవి బూత్ అధ్యక్షులు బుర్ర సదానందం , బొంగోని అజయ్, గుడెపు శివ,బోదాసు రాజయ్య , రవి,శంకర్ నవీన్ ,హరీష్, గోపి, మనీ, అరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులను, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.



- వీణవంక మండల అధ్యక్షులు పేరుమాండ్ల సంపత్...

కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 27.

ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, వీణవంక తెలంగాణ ఉద్యమ కారులు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల సమయంలో మాకు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ.. తెలంగాణ ఉద్యమకారులకి 250 గజాల స్థలం, పెన్షన్ లను వెంటనే అమలు చేయాలని,వచ్చే శాసన సభ సమావేశాల్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి తమను ఆదుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తాము చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించాలన్నారు. ఉద్యమ కారుల మండల పోరం అధ్యక్షుడు పేరుమాండ్ల సంపత్,కండె మహేందర్,సంఘి గట్టయ్య ,చింతల రాజిరెడ్డి, కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రణవ్ బాబును విమర్శించే నైతిక స్థాయి మీకులేదు...

కబురు న్యూస్, హుజురాబాద్ అక్టోబర్ 27

- బీఆర్ఎస్ నాయకుల బాగోతాలు అందరికీ తెలుసు,త్వరలో మీ చిట్టాలు బయటికి తీస్తాం.
- కౌశిక్ రెడ్డి ఇకనైనా హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టు.
- ఎన్నికల్లో ఇచ్చిన 1000కోట్ల హామీ ఏమైంది.
- అవినీతి,అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ.
- బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు.




కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ ను విమర్శించే నైతికత,స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికార పక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా మాట్లాడుతూ రాజకీయపబ్బం గడుపుకుంటున్నాడని,శనివారం రోజున బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటల్లో నిజం లేదని ఇంకోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే వారు చేసిన అరాచకాలు,భాగోతాలు బయటకు తీస్తామని,హుజురాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ కొండాల్ రెడ్డి మార్కెట్ పదవిని అడ్డుపెట్టుకొని ఏ మేం చేశాడో ప్రజలందరికీ తెలుసునని త్వరలోనే అవన్నీ బయటికి వస్తాయని హెచ్చరించారు. హుజురాబాద్ నుండి ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే హుజురాబాద్ అభివృద్ధిని గాలికి వదిలేసి హైదరాబాద్ లోని కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావులకు సంచులు మోస్తూ పనిచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి ప్రణవ్ బాబు పై అవాకులు చవాకులు పేలితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్,సొల్లు బాబు,నేరేళ్ళ మహేందర్ గౌడ్,కొలిపాక శంకర్,సందమల్ల బాబు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు,తునికి రవి,గంటా కిరణ్ రెడ్డి,కె ఆర్ భిక్షపతి,యండి చాంద్ పాషా,పుల్ల రాధ,బుర్ర రేణుక,యండి రియాజ్,సొల్లు సునిత,షిలగాని లక్ష్మి,సునిత,రిబ్కాసిగ లత తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మేదర సంఘానికి 25 వేల ఆర్థిక సహాయం..

- యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..

కబురు న్యూస్,వీణవంక, అక్టోబర్ 27.





వీణవంక మండల కేంద్రానికి చెందిన మధిర వెంకటేష్, వీణవంక మేదర సంఘం అధ్యక్షులు కుచనపెల్లి రాజు, కుల పెద్దల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మేదర సంఘ ఆధ్వర్యంలో మేదర కులస్తులు నిర్వహించుకునే వినాయకుని నవరాత్రుల ఉత్సవాలు, దేవి నవరాత్రులు అలాగే ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ పండుగలకు తమకు సౌండ్ బాక్స్ లకి ఆర్థిక సహాయం కావాలని, యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి ని మేదర కులస్తులు కోరగా, వారు తక్షణమే స్పందించి వారి అనుచరులచే 20,000 ఇరువై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మేదర కులస్తులకు అందజేశారు. మేదర కుల సంఘం జిల్లా కార్యదర్శి కుచనపెల్లి గణేష్ మాట్లాడుతూ... గతంలో మా పంట పొలాలల్లో వెలసిన శ్రీ నరసింహస్వామి గుడి నిర్మాణానికి గతంలో పాడి ఉదయ నందన్ రెడ్డి 5,000 ఐదువేల రూపాయలను విరాళంగా అందజేశారని, మేదర కులస్తులకు సంబంధించిన ప్రతి కార్యక్రమంలో మాకు చేదోడు వాదోడుగా అండగా నిలుస్తున్నారన్నారు. యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి మేదర కులస్తులు ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోవీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, వీణవంక మేదర సంఘం అధ్యక్షులు కూచిన పెల్లి రాజు, అమృత ప్రభాకర్, సమిండ్ల ప్రకాష్, కూచిన పెల్లి గణేష్, కుమారస్వామి, సాంబయ్య, రాజమౌళి, సారయ్య,మల్లయ్య,రాములు, శనిగరపు రమేష్, మల్లయ్య,దసారపు లోకేష్,అశోక్,వంశీ, సంతోష్, తాళ్లపల్లి కుమారస్వామి, తొట్ల రాకేష్, చందు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా పోరాడాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

కబురు న్యూస్, ఇల్లందకుంట అక్టోబర్ 27





పేదప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, అన్యాయాలు అక్రమాలపై, దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో ప్రజాసంఘాల సమన్వయ కమిటీ సమావేశం చెల్పూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన దేశవ్యాప్తంగా నికరంగా పోరాడుతున్నది ఎర్రజెండానే అన్నారు. కార్మికులు కర్షకులు వృత్తిదారులు విద్యార్థి యువజనలు మహిళలు మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం వివిధ రూపాల్లో ఆందోళనలో పోరాటాలు చేస్తున్నామన్నారు. ప్రజా పోరాటాల ముందు నిర్బంధ చట్టాలు నడవవన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసిందన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బిజెపి పాలనలో మహిళలపై పిల్లలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు హింస కొనసాగుతూనే ఉందన్నారు. డేటా రెండు లక్షల కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు మోడీ ప్రభుత్వ హామీ నీటి మూటలే అయిందన్నారు. మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ పబ్బం గ డుపుక్కుంటుందన్నారు. మతోన్మాదం దేశ ప్రగతికి విగాథం కలిగిస్తుందన్నారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి తీవ్ర విగాథం కలిగిస్తాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలలు అయిపోయినప్పటికీ పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. ఒక్క ఫ్రీ బస్సు మీనాయిస్తే ఏ ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు కాలేదు అన్నారు. రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, నాయకులు తిప్పర బోయిన శ్రీకాంత్, సంతోష్, కొత్తూరిమల్లయ్య, రాజేందర్, ఆరెల్లి ఓదెల్, గందసిరి సంపత్, మల్లేష్, విక్రమ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

- మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు

కబురు న్యూస్, జమ్మికుంట అక్టోబర్ 27



రానున్న రోజుల్లో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నాయకులు నేరెళ్ల ఆంజనేయులు అన్నారు జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అనేక రకాల హామీలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆంజనేయులు మండిపడ్డారు. అనతికాలంలోనే ప్రజల చేత చీత్కరించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మాజీ మంత్రి ఆంజనేయులు చురకంటించారు. గతంలో పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, అదోగతి పాలు చేసిందని, మాజీ మంత్రి దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని జోస్యం చెప్పారు. తెలంగాణలో బిజెపికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని దానికి అనుగుణంగా బిజెపి కార్యకర్తలు పనిచేసి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపించాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. జమ్మికుంట పట్టణంలో పెద్ద ఎత్తున బీజేపీ సభ్యత్వం చేపించిన పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,మరియు పట్టణ కమిటీని ఆంజనేయులు అభినందించారు. మాజీ మంత్రి వెంట, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు,పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి ఠాగూర్ రాజేష్ అప్పం మధు యాదవ్ మోడం రాజు బూరుగుపల్లి రామ్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ తదితరు పాల్గొన్నారు

తెలుగు దినపత్రిక కబురు KABURU TELUGU DAILY

సోమవారం అక్టోబర్ 28 2024

## ఎమ్మెల్యే విజయరమణారావు కి వొడితల ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం



**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 27**
ఓదెల మండలం రూపు నారాయణపేట నుండి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య ఉన్న మానేరు నదిపై వంతెన 80 కోట్లతో నిర్మించడానికి కృషి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ బ్రిజ్ మంజూరు కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉమ్మడి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు కి,మంత్రి పొన్నం ప్రభాకర్ కి విలాసాగర్ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో విలాసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాచపల్లి సాగర్,మొరె శివ ,రాచపల్లి సమ్మయ్య,రాచపల్లి శ్రీనివాస్,శశి కుమార్,ఎమ్ డి ఇమ్రాన్, మోరె హరి,రాచపల్లి రాజకుమార్,చంద్రగిరి కుమార్ రాచపల్లి కొమురయ్య,సిరిసేటి ఓదెలు ముంజాల,శ్రీనివాస్ సిరిసేటి శ్రీనివాస్,ముంజాల సంతు,రాచపల్లి ఎల్లయ్య కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గంగులను పరామర్శించిన ఎమ్మెల్యేలు ఆది, కవ్వంపల్లి..





**కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 27**
ఇటీవల మాతృవియోగానికి గురైన మాజీ మంత్రి,కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ కుటుంబాన్ని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు.కరీంనగర్ లోని క్రిష్టియన్ కాలనీలోని కమలాకర్ ఇంటికి వెళ్లి దివంగత నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి వారు నివాళులర్పించారు. అనంతరం కమలాకర్ తోపాటు అతని కుటుంబ కుటుంబ సభ్యులను పరామర్శించి, తల్లి మృతిపట్ల వారికి సంతాపం, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పద్మాకర్ రావు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు ఒగ్గె దామోదర్, పులి కృష్ణ, నందగిరి రవీంద్రచారి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి,ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్,ఐరెడ్డి మహేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, డి.శ్రీనివాస్ రావు, పోలు రాము, ఎస్.కొండల్ రెడ్డి ,మడుపు మోహన్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ సన్నాహాక సదస్సుకు భారీగా తరలిన శంకరపట్నం నాయకులు...



– మాజీ సర్పంచ్ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రాజయ్య...

**కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 27**
ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ సన్నాహక సదస్సుకు మండలం నుండి భారీగా వాహనాల్లో తరలి వెళ్లినట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొండ్ర రాజయ్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడారు. జగిత్యాల పట్టణములో నిర్వహించే ఎమ్మార్పీఎస్ యుద్ధ సన్నహాక సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ తో పటు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరవుతారని, కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు వాహనాలు భారీగా తరలి వెళ్తున్నట్లు రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆడెపు నరసయ్య, మాజీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కనకం శంకర్, ఓదెల రాజయ్య, వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు , మాదిగ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారికంగా సదర్ సమ్మేళనం జరపడం సంతోషం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు
- యాదవుల అభివృద్ధికి సర్కారు కట్టుబడి ఉంది
- టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్









**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.**
27 అక్టోబర్ యాదవ సోదరులు దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాలను ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమైన అంశమని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాదు, శివారు ప్రాంతాల అభివృద్ధిలో యాదవుల పాత్ర చాలా వరకు ఉందని అన్నారు. సదర్ అనేది యాదవుల ఖదార్ అని అందుకే ప్రతి దీపావళి పండుగ సందర్భంగా సదర్ ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా యాదవులకు కాంగ్రెస్ పార్టీ సర్కారు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు.

## ఆటో బోల్తా నలుగురికి గాయాలు...

**కబురు న్యూస్,శంకరపట్నం అక్టోబర్ 27**



జాతీయ రహదారిపై ఆదివారము జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు 108 వాహన సిబ్బంది తెలిపారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం మానకొండూరు మండలం గట్టు దుద్దెనపల్లి శివారులో జాతీయ రహదారి పైన కరీంనగర్ నుండి కేశవపట్నం కు వస్తున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో ఆటో డ్రైవర్ తాడికల్ గ్రామానికి చెందిన గడ్డి కుమారస్వామి, తో సహా నలుగురికి గాయాలు కాగా 108 వాహనానికి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి 108 వాహనం సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి పైలెట్ ఖాజా ఖలీల్ ఉల్లా, చేరుకొని ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వాహన సిబ్బంది. గ్రామస్తులు తెలిపారు.

## ధర్మ యుద్ధ మహాసభలు నాయకులు...



– ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నరసయ్య..

**కబురు న్యూస్,శంకర పట్నం అక్టోబర్ 27**
ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మ యుద్ధ మహాసభలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో మాదిగ కుల బాంధవులు ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరైనట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆడెపు నరసయ్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని తీర్పును వెలువరించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శాసనసభలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేపడతామని ప్రకటించి చాలా నెలలు గడిచిన నేటికీ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేపట్టడం లేదని, దీంతో మాదిగ బిడ్డలకు ఉద్యోగం లో ఇతర రిజర్వేషన్లు అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ ధర్మ యుద్ధ మహాసభను ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వము ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని మాదిగ ధర్మయుద్ధ మహాసభ నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండి, ఇతర జిల్లాల నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరైనట్లు నరసయ్య పేర్కొన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ చేపట్టి మాదిగ బిడ్డలకు తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొండ్ర నాయకులు కనకం శంకర్, కోడూరి మహేష్, చల్లూరి రాజేందర్, సమ్మయ్య, రాష్ట్ర, జిల్లా, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రణవ్.



**కబురు న్యూస్, ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 27**



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ బాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు పది లక్షల విలువ చేసే ఎల్.ఒ.సీ లను,సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు ప్రమాదవశాత్తు,వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొంది ఆర్థిక భారం భరించలేక ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ భాధ్యతగా అండగా ఉంటుందని అన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం,పార్టీ ఇన్చార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

– బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీల పంపిణీ..



– హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు..

**కబురు న్యూస్, ప్రతినిధి,వీణవంక, అక్టోబర్ 27.**
వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి, చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా, వారికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ ఓ సి లను పలువురు బాధితులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు అందజేశారు.వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన వేముల సాగర్ సీఎంఆర్ఎఫ్ చెక్ (60,000) రూపాయలను మల్లన్న పల్లి గ్రామానికి చెందిన అమ్ముల కొమరమ్మ కు ఎల్ ఓ సి (1,00,000)రూపాయలను,నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల కనుకయ్యకు ఎల్ ఓ సి (2,50,000) రూపాయలను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు ఎలె మధుసూదన్,పోతరవేన సతీష్ యాదవ్ , మద్దుల ప్రశాంత్ పటేల్,మండల రాజయ్య, పర్లపల్లి ప్రసాద్, పత్తి సమ్మిరెడ్డి,గెల్లు కొమురయ్య,మండల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధి లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**కబురు న్యూస్, గజ్వేల్ అక్టోబర్ 27,**
దేశ అభివృద్ధి కి,సమాజ అభివృద్ధి కి ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు.గజ్వేల్ లో సెకండరీ గ్రేడ్ టీచర్ యూనియన్ (ఎస్జీటీ యు) ప్రాంతీయ కార్యాలయం ను ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధి కి కట్టు బడి ఉందని,అధికారం లోకి రాగానే బదిలీలు , పదోన్నతులు పూర్తి చేసింది అని,డీఎస్సీ ద్వారా 11 వేల ఉపాధ్యాయులను నియామకం చేసింది అని,గురుకులాల్లో నియామకాలు పూర్తి చేసింది అని,ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించింది అని,స్కావెంజర్ లను నియమించింది అని తెలిపారు.ఉపాధ్యాయులు కూడా తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించి విద్యారంగాన్ని బలోపేతం చేసి ప్రభుత్వం కు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ గడిపల్లి భాస్కర్,మాజీ కౌన్సిలర్ రామచంద్ర చారి,నాయకులు భిక్షపతి,యూనియన్ నాయకులు శ్రీధర్ రెడ్డి,. శ్రీనివాస్,మంజుల రెడ్డి,సంధ్య,సంగీత,మోహినుద్ధిన్,సురేష్,నరసింహ,నరేషనాగరాజు,కరుణాకర్,సంతోష్ గోపాల్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## హిందీ ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

– రూపాదేవి ని అభినందిస్తున్న ఉపాధ్యాయులు, బంధువులు

రాజేంద్రనగర్: శివారంపల్లి కి చెందిన రూపాదేవి హిందీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ప్రస్తుతం రూపాదేవి శివరాంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. 'రాజేంద్ర యాదవ్ కె కథా సాహిత్య మే చేతనా కే ఆయాం' అనే అంశంపై డాక్టర్ రాజశ్రీ మోరే పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేయగా.. ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల హిందీ విభాగం నుంచి డాక్టరేట్ పొందానని శారద తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆమెకు అభి నందనలు తెలిపారు. పరిశోధనకు పూర్తి సహకారం అందించిన ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గైడ్లకు రూప ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తెలుగు దినపత్రిక కబురు KABURU TELUGU DAILY
సోమవారం అక్టోబర్ 28 2024



# నా తల్లిదండ్రుల ఎదుటే
## ఆ నిర్మాత అవమానించాడు

కబురు సినిమా అక్టోబర్ 27..
కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో సవాళ్లు, రిజెక్షన్స్ ఎదుర్కొన్నానని బాలీవుడ్ నటి విద్యాబాలన్ తెలిపారు. దక్షిణాదికి చెందిన ఒక నిర్మాత తనని అవమానించాడని అన్నారు. ఆయన మాటలకు దాదాపు ఆరు నెలలు అద్దంలో చూసుకోలేకపోయానని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు."చక్రం' అనే మలయాళ చిత్రంతో నటిగా ఎంట్రీ ఇచ్చా. మోహన్‌లాల్ హీరో. కెరీర్ ఆరంభంలోనే స్టార్‌హీరోతో సినిమా చేస్తున్నానని తెలిసి చాలా అవకాశాలు నన్ను వరించాయి. అనివార్య కారణాల వల్ల షూటింగ్ దశలోనే 'చక్రం' ఆగిపోయింది. దాంతో మిగిలిన సినిమాల్లో నన్ను తొలగించి వేరే హీరోయిన్స్‌ను పెట్టుకున్నారు. మూడేళ్లపాటు బాధపడ్డా. ఏం జరుగుతుందో అర్థం కాక.. కుంగుబాటుకు లోనయ్యా. ఇంట్లో ప్రతిరోజూ గొడవలు జరుగుతుండేవి. నీ తోటి వాళ్లందరూ సెటిలయ్యారు నువ్వెందుకు ఇక్కడే ఆగిపోయావు. సినిమాలు మనకు సెట్ కావని అమ్మ చెబుతుండేది""కొంతకాలానికి ఒక తమిళ చిత్రంలో అవకాశం వచ్చింది. కొన్నిరోజులు షూట్ చేశా. 'చక్రం' ఆగిపోయిందని తమిళ నిర్మాతకు తెలిసింది. దాంతో ఆయన నా జాతకం చూపించాడు. తమ చిత్రానికి సెట్ కానని తొలగించాడు. విషయం తెలిసి.. నా తల్లిదండ్రులతో ఆయన్ని కలిశా. సినిమా కోసం షూట్ చేసిన కొన్ని సన్నివేశాలు చూపిస్తూ.. 'ఒక్కసారి ఆమె ముఖం చూడండి హీరోయిన్‌లా ఎక్కడైనా కనిపిస్తుందా? డ్యాన్స్ రాదు. యాక్టింగ్ రాదు' అని అవమానించాడు. దాదాపు ఆరు నెలలు అద్దంలో చూసుకోలేకపోయా. నాపై నాకే అసహ్యం వేసింది" అని విద్యాబాలన్ చెప్పారు. ఆత్మవిశ్వాసం కోల్పోయిన సమయంలో ప్రదీప్ సర్కార్ తనకు ఎంతో అండగా నిలిచారని.. యాడ్‌షూట్స్, సినిమాల్లో అవకాశం ఇచ్చారన్నారు.

# మజాకా నాయిక



కబురు సినిమా అక్టోబర్ 27..
సంక్రాంతి బరిలో 'మజాకా'తో వినోదాలు పంచనున్నారు సందీప్ కిషన్. ఆయన హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని త్రినాథరావు నక్కిన తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. ఇందులో సందీప్‌కు జోడీగా రీతూ వర్మ కనువిందు చేయనుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం శనివారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ వీడియోను పంచుకుంది. అందులో రీతూ పెళ్లికూతురిలా ముస్తాబై కనిపించింది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమా ప్రస్తుతం వైజాగ్‌లో చిత్రీకరణ చేసుకుంటోంది. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: లియోన్ జేమ్స్, ఛాయాగ్రహణం: నిజార్ షఫీ.



# రికార్డు స్థాయిలో విడుదల

కబురు సినిమా అక్టోబర్ 27..
ప్రపంచ వ్యాప్తంగా ఆరు భాషల్లో కలిపి 11,500 తెరలపై సినిమా ప్రదర్శితం కానుందని 'పుష్ప2' నిర్మాణ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకూ భారతీయ సినిమా ఏదీ ఈ స్థాయిలో విడుదల కాలేదని స్పష్టం చేశాయి. అల్లు అర్జున్ కథా నాయకుడిగా, సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. రష్మిక కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. 'పుష్ప: ది రైజ్'కి కొనసాగింపుగా రూపొందుతున్న ఈ చిత్రం డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. భారత దేశంలో 6,500 తెరలపైనా, ఓవర్సీస్‌లో 5000 తెరలపైనా 'పుష్ప2' విడుదలవుతోందని, ఇదొక రికార్డు అని చిత్రవర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఓటీటీ మార్కెట్‌లో రికార్డు స్థాయి వ్యాపారం చేసుకున్న ఈ చిత్రం, థియేటర్లలోనూ అదే స్థాయిలో సందడి చేసే అవకాశాలున్నాయి. ఫహాద్ ఫాజిల్, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.

# ఉపాసన పెద్ద మనసు...
## రేణు దేశాయ్ కి సాయం





కబురు సినిమా అక్టోబర్ 27..
మూగ జీవాల సంరక్షణ కోసం సినీ సెలెబ్రెటీలు ఎప్పుడూ ముందుంటారు. ఈ క్రమంలో కొందరు పలు ఎన్.జి.ఓ సంస్థలకి విరాళాలు ఇవ్వడం, అలాగే పెట్ కేర్ సంస్థలు స్థాపించడం వంటివి చేస్తుంటారు. అయితే ఒకప్పటి హీరోయిన్ మరియు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ మూగ జీవాల సంరక్షణ కోసం ఇటీవలే శ్రీ ఆద్య యానిమల్ షెల్టర్ అనే సంస్థను ప్రారంభించారు. అయితే ఈ సంస్థకి ఎవరైనా విరాళాలు ఇవ్వచ్చని తెలిపింది.దీంతో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెల తమ పెంపుడు కుక్క రైమీ పేరు మీదుగా శ్రీ ఆద్య యానిమల్ షెల్టర్ సంస్థకి పెద్ద మొత్తంలో విరాళం ఇచ్చింది. ఈ విరాళంతో రేణు దేశాయ్ మూగ జీవాల కోసం అత్యవసర పరిస్థితులలో ఉపయోగించడానికి అంబులెన్సు ని కొనగోలు చేసినట్లు తెలిపింది. ఈ విషయాన్ని రేణు దేశాయ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. దీంతో మెగా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం ఇలా ఉండగా పెళ్ళయిన తర్వాత సినిమాలకి పూర్తిగా దూరమైంది నటి రేణు దేశాయ్. విడాకుల తర్వాత పిల్లల భాధ్యతలు చక్కబెట్టే పనిలో పడింది. అయితే గత ఏడాది మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన టైగర్ నాగేశ్వర రావు చిత్రంలో ప్రాధాన్యత ఉన్నటువంటి పాత్రలో నటించింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది.

# అలా నిరూపిస్తే సినిమాలు మానేస్తా

కబురు సినిమా అక్టోబర్ 27..
"వెండితెరపై ఇప్పటి వరకు చెప్పని ఒక కొత్త ఎమోషన్‌ను 'క' చిత్రంతో చూపించనున్నాం. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమా పూర్తయ్యే సమయానికి ప్రేక్షకులు తప్పకుండా ఆశ్చర్యానికి గురవుతారు" అన్నారు కిరణ్ అబ్బవరం. ఆయన హీరోగా నటించిన ఈ సినిమాని సుజిత్ - సందీప్ సంయుక్తంగా తెరకెక్కించారు. నయన సారిక, తన్వీ రామ్ కథానాయికలు. ఈ చిత్రం ఈనెల 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. "వాసుదేవ్ అనే వ్యక్తి కథ ఇది. అతనొక అనాథ. పక్కవారి జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్న ఉత్సాహం ఎక్కువ. వేరే వాళ్ల ఉత్తరాలు చదువుతూ వాళ్ల ఎమోషన్స్‌ను ఆస్వాదిస్తుంటాడు. పోస్ట్‌మ్యాన్ అయ్యాక కృష్ణగిరి వెళ్తాడు. మరి అక్కడికి వెళ్లాక ఏం జరిగిందన్నది ఆసక్తికరం. ఇదొక భిన్నమైన సస్పెన్స్ థ్రిల్లర్. ఇలాంటి కథ ఇప్పటి వరకు రాలేదు. ఒకవేళ అలా వచ్చిందని నిరూపిస్తే సినిమాలు మానేస్తా. నా వాసుదేవ్ పాత్రలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. ప్రేక్షకులు తప్పకుండా నన్ను కొత్తగా చూస్తారు" అన్నారు. "మల్టీప్లెక్స్‌ల కోసం రాసిన కథ కాదిది. బీ,సీ సెంటర్ల ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని చేశాం. స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది. ఏమాత్రం గందరగోళం అనిపించదు" అన్నారు దర్శకులు సుజిత్, సందీప్. ఈ కార్యక్రమంలో తన్వీ రామ్, నయన్ సారిక, వంశీ నందిపాటి తదితరులు పాల్గొన్నారు.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com